# బీసీల ఐక్యతను చాటుతాం

### చేవెళ్ల గడ్డపై కాసాని గెలుపును ఎవరూ ఆపలేరంటున్న బీసీ సంఘాల నేతలు



చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమని బీసీ సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. ఎవరెన్ని కుట్రలు చేసినా.. కాసాని గెలుపును ఎవరూ ఆపలేరని నేతలు తేల్చి చెబుతున్నారు. బీసీ నేతకు వచ్చిన అవకాశాన్ని బడుగు, బలహీనవర్గాలు ఈ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోవని వారు పేర్కొంటున్నారు. బీసీల పట్ల చులకన భావంతో మాట్లాడుతున్న నేతల నోళ్లకు తాళం వేస్తామని హెచ్చరిస్తున్నారు. పార్టీలకతీతంగా కాసాని గెలుపునకు కృషి చేసేలా ప్రతి బీసీ ఓటరును చైతన్యపరుస్తామని చెబుతున్నారు. ఎంతోకాలంగా బీసీల ఐక్యతకు ఎనలేని కృషి చేస్తున్న ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు బీసీలంతా మద్దతుగా నిలువాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేస్తున్నారు. అటువంటి వ్యక్తిని గెలిపించుకుంటే బీసీలోని అన్ని కులాలకు సముచిత న్యాయం జరుగుతుందని పేర్కొంటున్నారు. చేవెళ్ల గడ్డపై బీసీల ఐక్యతను చాటుదామని పిలుపునిస్తున్నారు. **- రంగారెడ్డి, మే 1(నమస్తే తెలంగాణ)**

### బీసీ నేతను గెలిపించుకుందాం



పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుంటే బీసీల సమస్యల కోసం పోరాటం చేస్తారు. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను పట్టించుకోవడంలేదు. బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించిన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. చేవెళ్ల గడ్డపై కాసానికి ఇచ్చిన అవకాశాన్ని బీసీలందరూ వినియోగించుకుని భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపిద్దాం. **- బండారి దేవేందర్‌యాదవ్, సోలీపేట్(షాబాద్)**

### బీసీలంతా ఏకతాటిపైకి రావాలి



లోక్‌సభ ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి ఓటు ద్వారా కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి. బీఆర్‌ఎస్ తరఫున పోటీలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా పనిచేసిన అనుభవం ఉన్నది. అలాంటి బీసీ నాయకుడు చేవెళ్లకు ఎంపీగా గెలిస్తే బాగుంటుందని కేసీఆర్ ఎంపీ అభ్యర్థిగా కాసానికి అవకాశం కల్పించారు. **- మంగలి సత్యం, బీసీ నాయకుడు, షాబాద్**

### కాసానిని గెలిపించుకుంటాం



చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీ అభ్యర్థిని గెలుపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. గతంలో బీసీలు ఏకమై ఇతర వర్గాల నాయకులను నమ్మి గెలిపించుకుంటే ద్రోహం చేశారు. అలా జరుగకుండా ఉండాలంటే బీసీ నాయకుడినే ఎన్నుకోవాలి. ఎన్నో సంవత్సరాల నుంచి బీసీ నాయకుడికి వచ్చిన చేవెళ్ల ఎంపీ అవకాశాన్ని వదులుకోవద్దు. **- చాకలి లక్ష్మయ్య, ధారూరు**

### బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలి



బీసీ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని బీసీల ఐక్యతను ఢిల్లీలో చాటిచెప్పాలి. కాసాని విజయం సాధించేందుకు రాజకీయాలను పక్కన పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. గతంలో అన్ని రాజకీయ పార్టీలు మన ఓట్లను రాజకీయంగా వాడుకునేవారు. ఇప్పుడు మనకు అవకాశం వచ్చింది. **- బాబయ్య, అంపల్లి, ధారూరు మండలం**

### బీసీ బిడ్డ కాసానిని గెలిపించుకుందాం



బీసీలను ఎన్నో ఏండ్ల నుంచి అన్ని పార్టీలు రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నాయి. తక్కువ జనాభా కలిగిన కులాలు రాజ్యాధికారం చేపడుతున్నాయి. బీసీ నాయకులు రాజకీయాల్లో ఎదగలేకపోతున్నారు. బీసీలకు అవకాశం ఇవ్వకుండా అవమానపరుస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం తప్పదు. కాసానికి ఎంపీ అభ్యర్థిగా బీఆర్‌ఎస్ పార్టీ సముచితస్థానం కల్పించింది. **- చాకలి రాములు, పెద్దేముల్**

### బీసీల సత్తా చూపిద్దాం



కాసానిని భారీ మెజార్టీతో గెలిపించి బీసీల ఐక్యతను చాటుతాం. వచ్చిన అవకాశాన్ని బడుగు వర్గాల ప్రజలు వదులుకోరాదు. ప్రజా సేవ కోసం అహర్నిశలు కృషి చేసే, బీసీల అభివృద్ధికి పాటుపడే మహా నాయకుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్. పార్టీతోపాటు నియోజకవర్గంలోని ముదిరాజ్ బిడ్డలు సంపూర్ణ మద్దతును జ్ఞానేశ్వర్‌కు ఇస్తున్నారు.

**- బోయిని నర్సింహులు, పెద్దేముల్**

### మా సత్తా చాటుతాం



బీసీ నాయకుడిని గెలిపించి మా సత్తా చాటుతాం. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ బీసీ సామాజక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. జాతీయ పార్టీల నుంచి పోటీ చేస్తున్న ఇద్దరు నాయకులు ఎంపీలుగా గెలిచి నియోజకవర్గ సమస్యలను పరిష్కారం చేయడంలో విఫలమయ్యారు.**- మేకల వెంకటేశ్‌ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకుడు, శంషాబాద్**

### జ్ఞానేశ్వర్‌కే మా మద్దతు



బీసీ వర్గాల ప్రతినిధి జ్ఞానేశ్వర్‌కే మా మద్దతు. 93 కులాల బీసీలను ఏకం చేసిన నాయకుడు బడుగు బలహీన వర్గాల నాయకుడి గెలుపుతోనే చేవెళ్ల అభివృద్ధి చెందుతుంది. మన ఓట్లు మన నాయకుడికి వేసుకుంటే మంచి మెజార్టీ రావడం ఖాయం. ఎంపీగా జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే బీసీల సమస్యలపై పోరాటం చేస్తారు.**- ఎల్గని ప్రభాకర్‌గౌడ్, గౌడ సంఘం నాయకుడు, శంషాబాద్**

### బీసీ నాయకుడికి మద్దతుగా నిలుస్తాం



బీసీలందరం రాజకీయాలకు అతీతంగా బీసీ అభ్యర్థికి మద్దతుగా నిలుస్తాం. చేవెళ్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే బీసీలంటే చిన్నచూపు చూస్తూ తమకు ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకుంటున్నారు.

**- గంగాధర్, ఇజ్జత్ నగర్ కాలనీ**

### బీసీల బలమేంటో నిరూపిస్తాం



చేవెళ్ల గడ్డపై బీసీ అభ్యర్థి పోటీ చేయడం గర్వంగా ఉన్నది. కాంగ్రెస్ పార్టీ బీసీల మద్దతుతోనే అధికారంలోకి వచ్చింది. అప్పటి నుంచి బీసీలను చిన్నచూపు చూస్తున్నది. బీసీ ఓటర్లందరూ మూకుమ్మడిగా కలిసి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుదాం. చేవెళ్ల అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ నాయకుడు కాసానికి భారీ మెజార్టీని అందించి మన సత్తా ఏంటో నిరూపిద్దాం.

**- రాజ్‌కుమార్, గుట్టలబేగంపేట్**

### బీసీల కోసం పని చేసే నాయకున్ని గెలిపియ్యాలి



ఎన్నో ఏండ్లుగా గత పాలకులు బీసీలను ఓటు బ్యాంకుగా చూడటమే తప్ప రాజకీయాల్లో రాణించేందుకు అవకాశాలు కల్పించక బీసీ వర్గాల గతి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ఈ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా మన బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు బీఆర్‌ఎస్ పార్టీ అవకాశం కల్పించింది. దీన్ని బీసీలు సద్వినియోగం చేసుకొని కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి.

**- ముద్దం అనంతయ్య, మాజీ స్కూల్ చైర్మన్, బొంపల్లి, దోమ మండలం**

### పార్టీలకతీతంగా బీసీలంతా ఏకం కావాలి



బీసీలంతా ఏ పార్టీలో ఉన్నా పార్టీలకతీతంగా మన బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి గెలిపించుకోవాలి. 93 బీసీ కులాల అభ్యున్నతికి నిరంతరాయంగా కృషి చేస్తున్న కాసాని గెలుపునకు కృషి చేస్తాం. నేను ఈ పార్టీలో ఉన్న.. నేను ఆ పార్టీలో ఉన్న అనే భావనను వీడి ఈ ఒక్కసారి మన జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి మనమేంటో నిరూపిద్దాం.

**- నిదురం వెంకటయ్యయాదవ్, యువ నాయకుడు, వార్డు మెంబర్, బొంపల్లి**

### కుర్మ సంఘం మద్దతు కాసానికే..



చేవెళ్ల పార్లమెంటు బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు కుర్మ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుంది. కుర్మ సంఘం ఆధ్వర్యంలో కాసాని గెలుపు కోసం కృషి చేస్తాం. బీఆర్‌ఎస్ పార్టీ ద్వారానే కుల సంఘాలకు న్యాయం జరుగుతుంది. కుల వృత్తులు, చేతి వృత్తులు కుప్పకూలిన సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ వృత్తులకు జీవం పోశారు. **- కర్రీ వెంకటేశ్, కుర్మ సంఘం నాయకుడు, బాలాపూర్ మండలం**

### బీసీలు ఐక్యం కావాలి



చేవెళ్ల ఎంపీ ఎన్నిక సంపన్నులు, సామాన్యులకు మధ్య జరుగుతున్న పోటీ. బీసీలు ఒక్కటి కావలసిన సమయం ఇది. చలి చీమలు ఏకమై సర్పాలను చంపినట్లు సామాన్యులు ఏకమై సంపన్నులను కట్టడి చేయాలి. బీసీల పట్ల చులకన భావంతో మాట్లాడుతున్న వారి నోరు మూతపడాలంటే బీసీలు ఐక్యం కావాలి. **- పి మురళి, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుడు**

# ‘కాసాని’ గెలుపు ఖాయం

**- మహేశ్వరం వ్యాప్తంగా ఊపందుకున్న బీఆర్‌ఎస్ ప్రచారం**
**- గడప, గడపకూ ఓటును అభ్యర్థిస్తున్న పార్టీ నాయకులు**

బడంగ్‌పేట, మే1: చేవెళ్ల లోక్‌సభ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో, మహేశ్వరం మండలంలోని వివిధ గ్రామాల్లో, బడంగ్‌పేట, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో బీఆర్‌ఎస్ నేతలు గడప, గడపకూ ప్రచారం చేశారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంటు సమస్య, సంక్షేమ పథకాలు రావని ప్రచారంలో ఓటర్లకు వివరిస్తున్నారు. బీజేపీకి ఓటు వేస్తే మత కలహాలు, కులాల మధ్య కుంపటి రాజేస్తారని వివరించారు. బీఆర్‌ఎస్ పార్టీ ద్వారానే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రాలేదన్నారు. ప్రతిఇంటికి నీళ్లు ఇచ్చిన ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కిందన్నారు. అందరికీ సంక్షేమ ఫలాలు అందాలంటే బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసానికి ఓట్లు వేయాలన్నారు. కేసీఆర్ సారును గుర్తు పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.



మామిడిపల్లిలో కార్పొరేటర్ యాతం పవన్..

**రైతులను దగా చేస్తున్న ప్రభుత్వం ..**

**కందుకూరు:** రాష్ట్ర ప్రభుత్వం రైతులను దగా చేస్తున్నదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ అన్నారు. ఎమ్మెల్యే సబితారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట్, ఆకులమైలారం, బేగరికంచె గ్రామాల్లో చేవెళ్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. వారు మట్లాడుతూ.. రైతులను అన్ని విధాలుగా మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ కాకి రాములు, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జ్యోతి, జంగయ్య, గణేశ్, నందీశ్వర్, శ్రీలత, పొట్టి ఆనంద్, కొండల్‌రెడ్డి, పిట్టల పాండు, సామ ప్రకాశ్‌రెడ్డి, దామోదర్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గుయ్యని సామయ్య, రామకృష్ణ, జైపాల్, హన్మంత్, పొన్న అంజయ్య, కళమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి



రైతుల వద్దకు వెళ్లి ఓటును అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ప్రచారానికి ర్యాలీగా బయలుదేరి వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



## రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి

బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జిజ్ఞాసలో రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి పొందారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక తెలిపారు. ఉన్నత విద్యామండలి, కమిషనరేట్ ఆధ్వర్యంలో అన్ని సబ్జెక్టుల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో తమ విద్యార్థులు ద్వితీయస్థాయిలో రూ.21వేల నగదు గెలుపొందారని చెప్పారు. సర్టిఫికెట్ ప్రదానం చేశారని పేర్కొన్నారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ద్వితీయ బహుమతిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రాజేందర్ సింగ్ తదితరులు ఉన్నారు.

**– బడంగ్‌పేట్**

చంపాపేట డివిజన్ గాంధీ చౌరస్తా సమీపంలో జై భజరంగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘు ముదిరాజ్ చలివేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని ప్రజల దహార్తిని తీర్చేందుకు తన సొంత కర్చులతో ముందుకు వచ్చారు. కార్యక్రమంలో గిర్ని యాదగిరి, ఘనసాల వెంకటేశ్, రేండ్ల శివ, నానీ, గూడూరు శివ, వినోద్, అఫ్రోజ్, సంతు పాల్గొన్నారు.

– చంపాపేట



# మహా కవి శ్రీశ్రీ చిరస్మరణీయుడు



శ్రీశ్రీ జయంతిలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త, తదితరులు

మన్సూరాబాద్, మే 1: విప్లవ, భావ కవిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన మహాకవి శ్రీశ్రీ గొప్ప భావాలను పలికించారని పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త తెలిపారు. నాగోల్‌లోని కోఆపరేటివ్ బ్యాంకుకాలనీలో బుధవారం సాంస్కృతిక సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో శ్రీశ్రీ జయంతి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. శ్రీశ్రీ ఎన్నో ఆణి ముత్యాల లాంటి పాటలను సినీ పరిశ్రమకు అందించారని గుర్తుచేశారు. సినీకవి వడ్డేపల్లి కృష్ణ మాట్లాడారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోర్టు సొసైటీ అధ్యక్షుడు బాజిరెడ్డి సాయిరెడ్డి, పిల్లలమర్రి రమేశ్, రామచంద్రా రావు, చేపూరి శంకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ కార్పొరేటర్

వనస్థలిపురం, మే 1: వనస్థలిపురం బీజేపీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేశారు. గత జీహెచ్‌ఎంసీ ఎన్నికల ముందు బీఆర్‌ఎస్‌లో ఉన్న ఆయన ఎన్నికల సమయంలో బీజేపీలో చేరి కార్పొరేటర్ టికెట్ తెచ్చుకున్నారు. ఎన్నికల్లో గెలిచిన ఆయన ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరారు. వెంకటేశ్వరరెడ్డి చేరికతో బీజేపీకి ఊహించని దెబ్బ తగిలింది. ఆయన బాటలో మరికొంతమంది నడిచే అవకాశమున్నట్లు తెలుస్తోంది. కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



కార్పొరేటర్ వెంకటేశ్వరరెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

## ‘గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కృషి’

కందుకూరు, మే 1: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారంటీల అమలుకు కృషి చేస్తున్నట్టు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి తెలిపారు. చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి విజయం కోసం బేగంపేట్, మీర్‌ఖాన్‌పేట్, ఆకులమైలారం, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం 6గ్యారంటీలకు గాను ఐదింటిని అమలు చేసిందని తెలిపారు. రంజిత్‌రెడ్డిని భారీజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సరికొండ పాండు, జగన్, రాంరెడ్డి, మదన్‌పాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జంగయ్య, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, రాణాప్రతాప్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, కృష్ణరాంభూపాల్‌రెడ్డి, సాయిలు, ఈశ్వర్ గౌడ్, హన్మంత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సత్యానారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎంతోనే అభివృద్ధి సాధ్యం

సైదాబాద్, మే 1: హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ మజ్లిస్ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీకి మద్దతుగా బుధవారం అక్బర్‌బాగ్ డివిజన్‌లో మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పాతనగర అభివృద్ధికి మజ్లిస్ కట్టుబడి పనిచేస్తుందని, అందుకు నిదర్శనం మలక్‌పేటలో జరిగిన అభివృద్ధే సాక్ష్యమన్నారు. మరింత అభివృద్ధి జరగలాంటే మరోసారి ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీని గెలిపించుకోవాలని అన్నారు. ప్రజా సంక్షేమే ధ్యేయంగా పనిచేస్తున్న మజ్లిస్ పతంగి గుర్తుకు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో అక్బర్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ మినాజుద్దీన్, మజ్లిస్ నాయకులు పాల్గొన్నారు.

**సంతోష్‌నగర్ డివిజన్‌లో..**

మాదన్నపేట: లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి ఎంఐఎం భారీ మేజారిటీతో గెలుస్తుందని యాకుత్‌పూర ఎమ్మెల్యే మెరాజ్ హుసేన్ అన్నారు. బుధవారం ఆయన కుర్మగూడ, సంతోష్‌నగర్ డివిజన్‌లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాతబస్తీని ఏ పార్టీ పట్టించుకోదని, ఒక్క ఎంఐఎం మాత్రమే అభివృద్ధి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ముజఫర్ హుసేన్, ఆరాఫత్, సీనియర్ నాయకులు సాధిక్ సిరాజ్, షర్ఫత్ పాదయాత్రలో పాల్గొన్నారు.



అక్బర్‌బాగ్ డివిజన్‌లో స్థానికులతో కలిసి ప్రచారంలో భాగంగా ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే బలాల

## పేద విద్యార్థుల చదువుకు కృషి



విద్యార్థులను సత్కరిస్తున్న రవి ప్రసాద్

ఆర్కేపురం, మే 1: పేద విద్యార్థుల చదువుకు వైఆర్‌పీ ఫౌండేషన్ కృషి చేస్తుందని ఆ సంస్థ చైర్మన్ ఎలిషాల రవిప్రసాద్ అన్నారు. పదవతరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆర్కేపురంలోని ఫౌండేషన్ కార్యాలయంలో బుధవారం అభినందించారు. ఫౌండేషన్ ద్వారా 28 మంది ఇంటర్ విద్యార్థులకు ఫీజు చెల్లించి వారి చదుకోసం సాయం చేశారు. కార్యక్రమంలో శరత్ చంద్ర, హేమ చంద్ర, ఎడ్ల కృష్ణారెడ్డి, చకిలం శేషగిరిరావు, మెర్రిశెట్టి శ్రీనివాస్, షణ్ముఖం, దయాకర్, వాసు పాల్గొన్నారు.

## 10లో వందశాతం ఉత్తీర్ణత



ఎల్.సిద్ధు



వై.మహేశ్

సైదాబాద్, మే 1: ఐఎస్ సదన్ డివిజన్ రెడ్డికాలనీలోని ముషీరాబాద్ బాలుర మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు పది పరీక్షల్లో విజయకేతనం ఎగరవేశారు. 48 విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించారు. టాపర్లుగా ఎల్.సిద్ధు, వై.మహేశ్ 9.8 జీపీఏ సాధించగా, షేక్ సమీరొద్దీన్ 9.7 జీపీఏ సాధించాడని, మిగతా ముగ్గురు విద్యార్థులు 9.6 జీపీఏ సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ బి.నర్సింహ తెలిపారు.

# కార్మికుల త్యాగఫలితమే మే డే

బడంగ్‌పేట, మే1: ఎంతో మంది కార్మికుల త్యాగఫలితమే మే డే అని సీఐటీయూ అధ్యక్షుడు దాసరి బాబు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో బుధవారం మేడే ఘనంగా నిర్వహించారు. అరుణ పతాకాలను ఎగుర వేసి కార్మికులు అమరుల త్యాగాలను కొనియాడారు. మీర్‌పేట చౌరస్తాలో సీఐటీయూ అధ్యక్షుడు దాసరి బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. బాలాపూర్ చౌరస్తాలో ఏర్పాటు ఏర్పాటు చేసిన మేడే కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి హాజరయ్యారు. కార్మికుల పనిగంటలు తగ్గించాలని చికాగో నగరంలో చిందిన రక్తమే మే డే అన్నారు. కార్యక్రమంలో బాలకృష్ణ, రంజిత్, జీవన్ తదితరులు ఉన్నారు.

**సింగరేణికాలనీలో..**

సైదాబాద్: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఐఎస్ సదన్ డివిజన్ సింగరేణికాలనీ, మీటర్ సిల్ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన జెండాలను సీపీఐ సీనియర్ నాయకులు ఆర్.శంకర్‌నాయక్ ఎగరవేశారు. కార్యక్రమంలో సీపీఐ డివిజన్ ప్రధాన కార్యదర్శి షేక్ మహమూద్, జంగయ్య, అంజయ్య, శ్యామ్, రవి పాల్గొన్నారు.



సింగరేణికాలనీలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఐ సీనియర్ నాయకుడు శంకర్‌నాయక్

**కార్మికుల హక్కుల సాధనకు కృషిచేస్తా..**

వనస్థలిపురం: కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ బ్యాంకుకాలనీలో కార్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, దుబాయి రాజు, సరస్వతి, మార్తమ్మ, గణేశ్‌గౌడ్, సంధ్య, భాగ్య పాల్గొన్నారు.



మే డే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

**కాంగ్రెస్‌తోనే కార్మికుల సంక్షేమం ..**

మన్సూరాబాద్: కార్మికుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ తెలిపారు. టోనగర్‌లోని లారీ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే డే జెండాను ఆవిష్కరించారు. ఈశ్వరమ్మయాదవ్, కూరెళ్ల వేములయ్యగౌడ్, కీసరి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

**జైపురికాలనీ చౌరస్తాలో ..**

జైపురికాలనీ చౌరస్తాలో జైపురికాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మిక నేత బషీర్‌అలీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్యామల యాదగిరి, ఉపాధ్యక్షులు శంకర్, శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి రాహుల్ పోతాని, సంయుక్త కార్యదర్శి కస్తూరి అశోక్, కాలనీవాసులు రాజుయాదవ్, శ్రీశైలంయాదవ్, రమేశ్, అమరేందర్ పాల్గొన్నారు.

**కందుకూరులో..**

కందుకూరు: కందుకూరులో ఎమ్మార్పీఎస్ నాయకుడు కరుణాకర్, సీఐటీయూ నేతలు బుట్టి బాల్‌రాజ్, ఆర్.చందు, కుమార్, శ్రీనివాస్, అంతయ్య, నర్సింహ, భిక్షపతి, శేఖర్, కొండయ్య, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

కందుకూరు, మే 1: గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. 60 నుంచి 65 ఏండ్లలోపు వ్యక్తి ఏప్రిల్ 29న మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పోలీసులు గమనించి 108వాహనంలో చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. వృద్ధుడు వడ దెబ్బతో మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారని సీఐ చెప్పారు.

మతతత్వ పార్టీలు ప్రజలకు చేసిందేమీ లేదని, రికార్డుల్లో తప్ప నిజమైన అభివృద్ధి ఎక్కడ జరిగలేదని ఆలిండియా మహిళా ఎంపవర్ పార్టీ అభ్యర్థి జాన్ మాస్కు అన్నారు. హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాతనగర అభివృద్ధికి, స్థానికుల పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. – సైదాబాద్



సైదాబాద్ చేపలమార్కెట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న జాన్ మాస్కు